సాక్షి బాపట్ల

శుక్రవారం । 10 । నవంబర్ । 2023



15న దుర్గమ్మకు గాజుల అలంకారం

విజయవాడ: కార్తిక శుద్ధ విదియను పురస్కరించుకుని ఈ నెల 15న ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను గాజులతో విశేషంగా అలంకరించనున్నారు.



నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

విజయవాడ : ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి గుంటూరుకు చెందిన భక్తులు గురువారం రూ.లక్ష విరాళం సమర్పించారు.

26న పోటీ పరీక్షలపై అవగాహన

గుంటూరు ఎడ్యుకేషన్: సివిల్స్‌తోపాటు, గ్రూప్-1, 2 పరీక్షలపై ఈనెల 26న ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు టార్గెట్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి గురువారం తెలిపారు. 9010304089 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.



న్యూస్‌రీల్

నేడు గాంధీ పార్క్ ప్రారంభం



నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన గుంటూరు నగరంలోని గాంధీ పార్కును శుక్రవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం తెలియజేశారు.

త్రికోటేశ్వరుని ఆదాయం రూ.19.82 లక్షలు



నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.19,82,977లు ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈఓ గొలమూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆలయంలో హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. హుండీ లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు మట్లా లింగారెడ్డి, వంపుగుడి జానకయ్య, గుంటూరు లక్ష్మీ, చిలంకూరి యోగేశ్వరరావు, మాడిశెట్టి స్వర్ణ, దివ్వెల రామకృష్ణ, మాజీ సభ్యుడు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కెనరా బ్యాంక్ సిబ్బంది తంగేడుమల్లి శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రారంభానికి ఏర్పాట్లు

కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: రేణంగివరం–కొరిశపాడు జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఈ కేంద్రం వినియోగంపై జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రాన్ని భవిష్యత్తు అవసరాల కోసం జాతీయ రహదారిపై నిర్మించినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కేంద్రాన్ని ఈనెల 15 నుంచి 30వ తేదీలోగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవేష్ గోయల్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

14 నుంచి నాగుల చవితి మహోత్సవాలు



మోపిదేవి: మోపిదేవిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుంచి నాగుల చవితి మహోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ఏసీ ఎన్.ఎస్.చక్రధరరావు తెలిపారు. దేవస్థానంలో ఆయన ఉత్సవాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. చవితి మహోత్సవాలు 14 నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. కార్తిక మాసం నెల రోజులపాటు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అభిషేకాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నాగుల చవితి సందర్భంగా 17న తెల్లవారు జాము 2.30 గంటలకు పుట్ట వద్ద పూజలు నిర్వహించి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. 26న సాయంత్రం 6.45 గంటలకు జ్వాలా తోరణం అనంతరం భక్తులకు నాగపుట్ట దర్శనం ఉంటుందని వివరించారు. ఈనెల 14 నుంచి వచ్చేనెల 12 వరకు రోజూ ఉదయం ఆరు గంటలకు గర్భాలయంలో కార్తిక మాస దీక్ష అభిషేకాలు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 11న వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి లోకకల్యాణార్థం లక్ష బిల్వార్చన అత్యంత వైభవంగా జరుగుతుందని వివరించారు.

ప్రజలకు అండగా జగనన్న ప్రభుత్వం



'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున, వైఎస్సార్ సీపీ శ్రేణులు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు : సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తూ వెనకబడిన వర్గాలకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. గురువారం కొల్లూరు సచివాలయం-1 పరిధిలోని 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మేరుగ మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన దగ్గర నుంచి అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు, స్థానిక నాయకులు సిఫార్సు చేసిన వారికే పథకాలు అరకొరగా అందేవని గుర్తుచేశారు. ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతోందని కొనియాడారు. లబ్ధి పొందిన అందరూ వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. నాలుగున్నరేళ్ల కాలంలో కొల్లూరు సచివాలయం-1 పరిధిలో రూ.35.97 కోట్ల మేర పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చినట్టు మంత్రి వివరించారు. కృష్ణా నదీ పరీవాహక గ్రామాలలోని లంక భూములు, సొసైటీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వబోతున్నట్టు మంత్రి మేరుగ ప్రకటించారు. నవంబర్ 15న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని సుగ్గునలంక, గాజుల్లంక గ్రామాల్లోని హెచ్‌ఓ భూములకూ పట్టాలు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహన్, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ఉప్పు శిరీష, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, గరిక నీలిమ, సర్పంచి ఆర్. విజయ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి అర్జున్‌రావు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, ఎంఈఓ-2 జ్యోతి, ఈఓపీఆర్‌డీ రవిబాబు, ఈఓ బి.మల్లికార్జున, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, నాయకులు కమ్మెల సాంబశివరావు, ఘంట శివరంగారావు, చిలకా ప్రకాశం, ఆళ్లమూడి మధు, నర్రబుల్లిబాబు, కొల్లూరు శ్రీను, నూతలపాటి వెంకటేశ్వరరావు, బారెడ్డి సుబ్బారెడ్డి, బొర్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు

- వైఎస్సార్ సీపీ వైపే ఏపీ
- ఎమ్మెల్సీ పోతుల సునీత



చీరాల: కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అందుతున్నాయని, గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ఈ ప్రభుత్వంలో జరిగిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. గురువారం రాత్రి ఆమె తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం తీసుకోవాలంటే అర్హత ఉంటే చాలని, ఎవరి సిఫార్సు అవసరం లేదని స్పష్టం చేశారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు ఇంగ్లిష మీడియం ప్రవేశపెట్టి ప్రతి విద్యార్థికి కార్పొరేట్ విద్యను అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీదని అన్నారు. అలానే 30 లక్షల మంది మహిళలకు ఇళ్లస్థల పట్టాలు అందించడం, ప్రతి ఇంటికి వైద్యం అందించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వైద్యసేవలు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఏ ఇంటి గడపను చూసినా ప్రభుత్వం నుంచి ఏదోక సంక్షేమ పథకాన్ని అందుకున్నట్టు స్పష్టమవుతోందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చొరవ చూపిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం దిగ్విజయంగా ప్రారంభమైందని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలలో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే టీడీపీ, జనసేన నాయకులు బురదజల్లే యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే వారినే అక్కున చేర్చుకుంటారని, రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం

సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

నగరంపాలెం: విధి నిర్వహణలో అసువులు బాసిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. నగరంపాలెంలోని సెంట్రల్ జీఎస్టీ శాఖలో హెడ్ హవాల్దార్‌గా పని చేస్తున్న సీహెచ్.వెంకటేశ్వర్లు కొద్ది రోజుల కిందట గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ క్రమంలో కమిషనర్ సాధు నరసింహారెడ్డి, సిబ్బంది కలసి రూ.2.06 లక్షల ఆర్థిక సాయాన్ని వెంకటేశ్వర్లు కుమార్తెలు నాగవర్ధిని, కరుణలకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించే వెంకటేశ్వర్లు పలు అవార్డుల్ని తీసుకుంటున్నట్లు చెప్పారు. శాఖాపరంగా రావాల్సిన అన్ని ప్రయోజనాలతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఉద్యోగుల స్థాయిలతో నిమిత్తం లేకుండా, ఎవరికి ఏ ఆపద వచ్చిన సమష్టిగా సహకారం అందిస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. తాము అన్నివేళల్లో సహకారం అందిస్తామని వారికి భరోసా కల్పించారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన కమిషనర్‌కు, కార్యాలయ అధికార, సిబ్బందికి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రామకృష్ణరాజుయాదవ్, సహాయ కమిషనర్ రవికుమార్, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, మూర్తి, నవీన్, ఈశ్వరరావు, కాకర్ల శ్రీను పాల్గొన్నారు.



వెంకటేశ్వర్లు కుటుంబానికి నగదు అందిస్తున్న కమిషనర్

మిస్టరీ కేసుల ఛేదనలో జాగిలాల పాత్ర కీలకం

ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: మిస్టరీ కేసుల ఛేదనలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకమని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాల్లో గురువారం పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు, మిస్టరీగా మారిన కేసుల్లో నిందితుల ఆచూకీ కనుగొనడంలో జాగిలాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం టైగర్ (స్నిఫర్), ఫాక్సీ (ట్రాకర్), షాడో (ట్రాకర్), బిట్టు (స్నిఫర్), చెర్రి (స్నిఫర్), బికో (స్నిఫర్) 6 జాగిలాలు ఉన్నాయన్నారు. జాగిలాల సంరక్షణకు సరైన సదుపాయం లేకపోవడంతో వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న క్వార్టర్లలోని ఓ భవనాన్ని ఆధునీకీకరించినట్టు వివరించారు. అవసరమైన కెన్నెల్స్ నిర్మించి, జాగిలాలను సంరక్షించే సిబ్బంది ఉండడానికి కావలసిన అన్ని సౌకర్యాలనూ కల్పించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏఆర్ డీఎస్పీ ఎండీహెచ్ ప్రేమ్‌కుమార్, డీఎస్పీ టి.వెంకటేశులు, చీరాల డీఎస్పీ ఎస్.ప్రసాదరావు, రేపల్లె డీఎస్పీ టి.మురళీ కృష్ణ, ఎస్‌బి సీఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్‌ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేర్ ఆర్‌ఐ బి.శ్రీకాంత్ నాయక్, హోమ్ గార్డ్స్ ఆర్‌ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల రూరల్ సీఐ జి.వేణుగోపాలరెడ్డి, సీసీఎస్ సీఐ ఎల్.వీరనాయక్, బీడీ టీమ్ ఆర్ ఎస్ఐ ఎమ్. శ్రీనివాసులు, వెదుళ్లపల్లి ఎస్ఐ ఎమ్. అనిత పాల్గొన్నారు.



పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

మళ్లీ జగనే రావాలి



మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ఆవిష్కరించిన మంత్రి అంబటి, నాయకులు

- 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఆయనదే
- ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉంది
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతోందని, 98 శాతం హామీలు ఆయన నెరవేర్చారని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మంత్రి అంబటి రాంబాబు స్థానిక నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని వివరించారు. గత ప్రభుత్వ పాలనలో అనుభవించిన కష్టాలను, ఈ ప్రభుత్వంలో జరిగిన మెరుగైన లబ్ధిని బేరీజు వేసుకుని ప్రజలు నిర్ణయం తీసుకోవాలని అంబటి కోరారు. గత ప్రభుత్వానికి మద్దతు పలికిన పవన్ కళ్యాణ్‌కు ఆనాటి దురాగతాల్లో భాగం ఉందని పేర్కొన్నారు. రాజకీయాలలో విలువలు లేని వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని విమర్శించారు. మళ్లీ రాష్ట్రంలో ఎగిరేది వైఎస్సార్ సీపీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. రెడ్డిగూడెంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ పార్టీ జెండాను ఎగురవేశారు.



రెడ్డిగూడెంలో రాత్రి బస చేసిన మంత్రి అంబటి

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు


రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మకాయల చిన్న హస్సన్, నిమ్మకాయల రహతుల్లా, నిమ్మకాయల అక్బర్‌వలి, నిమ్మకాయల సాదుల్లా, నిమ్మకాయల ఖాజావలి, నిమ్మకాయల రహతుల్‌ఆలీ, నిమ్మకాయల సాదుల్లాల కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. మంత్రి అంబటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ జెరీనాసాదుల్లా, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఎస్‌కే హుస్సేన్, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్‌కే బాషా, జేసీఎస్ కన్వీనర్ పులిబండ్ల అశోక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎస్‌కే జానీ, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, కో–ఆప్షన్ మెంబర్ ఎస్‌కే సుభానీ, మైనార్టీ కన్వీనర్ చింతచెట్టు సుభానీ, రాష్ట్ర ఆరోగ్య పరిశుభ్రత డైరెక్టర్ లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మంత్రి రాత్రి బస

రెడ్డిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు గ్రామంలోని మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ బాషా నివాసంలో రాత్రి బస చేశారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 4,322 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 250, బ్యాంక్ కెనాల్‌కు 1,021, తూర్పు కెనాల్‌కు 330, పశ్చిమ కెనాల్‌కు 180, నిజాంపట్నం కాలువకు 355, కొమ్మమూరు కాల్వకు 1,965 క్యూసెక్కులు విడుదల చేశారు.



బాణసంచా.. బీ కేర్‌ఫుల్

- ముందు జాగ్రత్తలు అవసరం
- తాత్కాలిక షాపులు కేటాయింపు ప్రక్రియ ప్రారంభం
- ఇప్పటికే జిల్లాలో 187 షాపుల కేటాయింపు
- ఏర్పాట్లలో వ్యాపారులు బిజీ

సాక్షి ప్రతినిధి, గుంటూరు: దీపావళి పండుగ మరో మూడు రోజుల్లో ఉండటంతో బాణసంచా విక్రయాలకు రంగం సిద్ధమవుతోంది. తాత్కాలిక షాపుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 187 షాపులకు అగ్నిమాపక శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. గుంటూరు నగరంలో డాన్‌బాస్కో స్కూల్‌లో 15 షాపులు, విజ్ఞాన మందిరంలో రెండు, ఇతర చోట్ల నాలుగు, గుంటగ్రౌండ్స్‌లో 23 షాపులకు అనుమతిచ్చారు. పొన్నూరు పట్టణంలో భావన్నారాయణ గుడి వద్ద ఎనిమిది షాపులు, రూరల్‌లో రెండు షాపులు, మంగళగిరి న్యూ బ్యాంక్ కాలనీ గ్రౌండ్, తాడేపల్లి గుడ్‌న్యూస్ హైస్కూల్, ఉండవల్లిలో కలిపి 40 వరకూ షాపులకు అనుమతులు ఇచ్చారు. తెనాలి పట్టణంలోని తాలూకా సెంటర్‌లో 36, పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆరు, గ్రామీణ ప్రాంతంలో 41 కలిపి జిల్లా వ్యాప్తంగా 187 షాపులకు బుధవారం సాయంత్రం వరకూ అనుమతులు ఇచ్చారు.

నిబంధనలు కఠినతరం

గత ఏడాది విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలలో అగ్ని ప్రమాదం జరిగి ఇద్దరు మృత్యువాత పడటంతో ఈ ఏడాది అధికారులు నిబంధనలు కఠినతరం చేశారు. జిల్లా కేంద్రంలో జిల్లా ఫైర్ ఆఫీసర్, గ్రామీణ ప్రాంతాలలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తాత్కాలిక అనుమతులు ఇస్తున్నారు. దీనికోసం కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించారు. ఇప్పటికే కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా అధికారులు, హోల్‌సేల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు చేశారు. ఎట్టిపరిస్థితుల్లో రోడ్లపై బాణసంచా అమ్మకాలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.





గుంటూరు డాన్‌బాస్కో స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న బాణసంచా దుకాణాలు

వ్యాపారులకు నిర్దేశించిన నిబంధనలు ఇవే..

- షాపులు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే ఏర్పాటు చేయాలి.
- జనావాసాలకు దూరంగా ఉన్న ఒక అంతస్తు మాత్రమే ఉండే భవనాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు.
- దుకాణానికి, దుకాణానికి మధ్య ఖాళీ ఉండాలి.
- అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.
- ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగితే తక్షణం నియంత్రించేలా ఏర్పాట్లు ఉండాలి.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..

- లైసెన్స్‌డ్ షాపుల నుంచే బాణసంచా కొనాలి.
- అగ్ని ప్రమాదాలు జరగని ప్రదేశంలో వీటిని భద్రపరచాలి.
- బాణసంచా కాల్చే సమయంలో వాటిపై ఉన్న నిబంధనలు చదివి పాటించాలి.
- ఖాళీ ప్రదేశాల్లోనే కాల్చాలి.
- బాణసంచా కాల్చేటప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.
- కాటన్ దుస్తులే ధరించాలి.
- కచ్చితంగా చెప్పులు ధరించాలి
- జనావాసాలు, రద్దీ ప్రాంతాలలో పెద్దపెద్ద టపాసులు కాల్చరాదు
- పెద్దల పర్యవేక్షణలోనే చిన్నపిల్లలు బాణసంచా కాల్చాలి.
- కాలని క్రాకర్స్ వద్దకు వెళ్లి దాన్ని చేతులతో పరీక్షించవద్దు.
- బాంబుల వంటి వాటిని చేతితో పట్టుకుని కాల్చవద్దు.
- లూజుగా ఉండే దుస్తులు ధరించరాదు.
- సొంతంగా తయారు చేసిన బాణసంచాను కాల్చే యత్నం చేయవద్దు.

ప్రజలూ జాగ్రత్తలు తీసుకోవాలి

దీపావళి బాణ సంచా కాల్చే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈసారి షాపుల కేటాయింపు విషయంలో కూడా ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. షాపులు పెట్టే ప్రదేశాల్లో అగ్నిమాపక శాఖ అన్ని జాగ్రత్తలూ తీసుకుంటోంది.

ఎం.శ్రీనివాసరెడ్డి,
జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి

అమరేశ్వరునికి రూ.1.17 లక్షల ఆదాయం

అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం హుండీల లెక్కింపు నిర్వహించారు. దేవదాయశాఖ పెదకూరపాడు గ్రూపు ఆలయాల ఈవో సత్యనారాయణరెడ్డి సమక్షంలో దేవాలయంలో ఉన్న 12 హుండీల లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఈవో వేమూరి గోపీనాథశర్మ మాట్లాడుతూ 41 రోజుల హుండీల ఆదాయం మొత్తం 10,29,938 రూపాయలు, అలాగే అన్నదాన మండపంలోని హుండీ ద్వారా 87,559 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.



రోగులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- డీఎంఈ డాక్టర్ నరసింహం
- జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీ

గుంటూరు మెడికల్ : డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ నరసింహం గుంటూరు జీజీహెచ్‌ను బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, కాన్పుల వార్డు, 24 గంటల బ్లడ్ బ్యాంక్, అత్యవసర ఆపరేషన్ థియేటర్, ఐసీయూ చాంబర్స్, జగనన్న ఆరోగ్య సురక్ష సమాచార సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్ని తనిఖీ చేశారు. నూతనంగా మంజూరు చేసిన సీటీ స్కాన్ పరికరం వచ్చేందుకు కొంత సమయం పడుతోందని, ప్రస్తుతం ఉన్న దాని మరమ్మతులకు నిధులు విడుదల చేస్తామని డీఎంఈ తెలిపారు. అత్యవసర ఆపరేషన్ థియేటర్ వద్ద బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. గుండె ఆపరేషన్ల వార్డును పరిశీలించారు. ఆపరేషన్లు చేసుకున్న రోగులతో కాసేపు మాట్లాడారు. రోగుల్ని ఇబ్బందులు పెట్టినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం రూ.60 లక్షలతో నిర్మిస్తున్న గైనకాలజీ వార్డుల్ని పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష సమాచార కేంద్రం వద్ద ప్రతి రోగిని పరీక్షించి, ఆలస్యం చేయకుండా మందుల్ని ఇచ్చి జాగ్రత్తగా ఇంటికి పంపేలా చర్యలు తీసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. ఆయన వెంట సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి.ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న డాక్టర్ నరసింహం

క్లుప్తంగా

నేడు పర్చూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

బాపట్ల: పర్చూరు నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం ఈనెల 10వ తేదీన పర్చూరు మండలం మార్కెట్ యార్డ్ ఆవరణలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, దేవదాయశాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ హాజరవుతారన్నారు. జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో, సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.

వాగు దాటుతూ వ్యక్తి మృతి



యద్దనపూడి: వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి జారి పడి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని పోలూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పల్లపాటి శ్యాం(47) వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం చేస్తుంటాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న జాగర్లమూడి గ్రామంలో పొగనారు నాటేందుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా బుధవారం రాత్రి ఎగువన కురిసిన వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆ సమయంలో వాగు దాటేందుకు ప్రయత్నించిన శ్యాం వాగులో కొట్టుకొని పోయాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన అతనిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం కావడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నాగశ్రీను గజ ఈతగాళ్లను పిలిపించి వాగులో వెదికించగా కొద్ది దూరంలో శ్యాం మృత దేహం వాగులో చిల్లచెట్లలో ఇరుక్కొని పోయి కన్పించింది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని సోదరుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్ : చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ సమాజం, పోలీసులు, చట్టాల మీద విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులతోపాటు పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి కూడా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వేటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఎస్.గంగా వసంతి, ద్వితీయ బహుమతి కొల్లూరు డి.జె.జెడ్పీ బాలికల హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కె.ప్రేమ కీర్తన, తృతీయ బహుమతి బాపట్ల పట్టణంలోని గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె.శ్రీవల్లిలకు అందజేశారు. పోలీస్‌శాఖలో ఇంకొల్లు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.జ్యోతిష్, పర్చూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.శరత్‌బాబు, కారంచేడు పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.నాగతులసిలకు బహుమతులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ ఎస్‌బీ సీఐ వి.సూర్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐ ఇ.నారాయణ, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్
- పార్టీల ప్రతినిధులతో సమావేశం

నరసరావుపేట: పారదర్శక ఓటరు జాబితా తయారీలో రాజకీయపార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ కోరారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘంన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో పని చేయాలన్నారు. ఈ వారంలో జరిగిన అభివృద్ధి అంతా ప్రతి రాజకీయపార్టీ ప్రతినిధికి అందజేయడం జరిగిందని, వాటిపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ రెండు, మూడు తేదీలలో జాబితా సవరణ కోసం ప్రత్యేక శిబిరాలను ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు క్యాంపెయిన్లు నిర్వహిస్తారని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు, తప్పిదాలు ముద్రించబడినా, జాబితాలో ఉన్న వారు ఎవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా, అనర్హులైన ఓటర్ల వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకొచ్చి తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు సహకరించాలని కోరారు. డిసెంబర్ 26న క్లెయిములు, ఆక్షేపణలపై విచారణ పూర్తి చేస్తారని, 2024 జనవరి 01న డేటాబేస్‌లో వివరాలు అప్‌లోడ్ చేసి జనవరి 05న తుది జాబితా విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఈవీఎమ్‌లు, వీవీప్యాట్లు మొదటి స్థాయి తనిఖీ పూర్తి చేసిన బెల్ కంపెనీ ఇంజినీర్లకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, ఎలెక్షన్ సెల్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకుంటే మాతృ మరణాల నివారణ

గుంటూరు మెడికల్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు చాంబర్‌లో సర్వేలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో మాతృ మరణాలపై సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ సర్వేలెన్స్ సమీక్ష కార్యక్రమం గురువారం జరిగింది. సమీక్షలో జిల్లాలో అక్టోబర్ మాసంలో జరిగిన మాతృమరణాలపై సమీక్షించారు. కాకుమాను మండలం పాండ్రపాడు గ్రామానికి సంబంధించి ఒక మాతృమరణానికి గల కారణాలను కమిటీ సభ్యులు సమీక్షించి నివారించలేని మరణంగా నిర్ధారించారు.

గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యే వరకు ప్రతి గర్భిణీని ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, వైద్యాధికారి పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రావణ్ బాబు మాట్లాడుతూ ప్రతీ గర్భిణి రక్తహీనతకు గురికాకుండా, మధుమేహం, రక్తపోటును కాన్పు అయ్యేంతవరకు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకుంటే మాతృ మరణాలను పూర్తిగా నివారించవచ్చన్నారు. అందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, కమిటీ సభ్యులు స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సుస్మిత, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ ఆదిత్య ప్రదీప్ రెడ్డి, డాక్టర్ రాధికారాణి, డాక్టర్ రాజు, డాక్టర్ అన్నపూర్ణ, శ్రీధర్ రెడ్డి, సూపర్‌వైజర్‌తోపాటు, పాండ్రపాడు వైద్యాధికారి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై కమిషన్ ఆగ్రహం

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముందు విద్యార్థినుల గోడు
- పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి



ఫిర్యాదులు చూపుతున్న పద్మావతి

పర్చూరు (చినగంజాం): స్కూలులో తమను వేధిస్తున్నారని, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల విద్యార్థినులు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముందు వాపోయారు. పాఠశాలకు వచ్చేటప్పుడు కొందరు ఆకతాయిల ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి గురువారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం కారు ఎక్కబోతున్న పద్మావతి వద్దకు విద్యార్థినులు ఏడ్చుకుంటూ వెళ్లారు. పాఠశాలలో జరుగుతున్న ఇబ్బందులు గురించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. బయాలజీ టీచర్ తమను విపరీతంగా కొడుతుందని మోకాళ్ల మీద నిలబెడుతుందని తెలిపారు. పాఠశాలకు వచ్చేటప్పుడు కొందరు ఆకతాయిలు ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారని వాపోయారు. అంతటితో కారు దిగి వచ్చిన పద్మావతి స్కూల్ అసిస్టెంట్ ఫాదర్ భాను డేవిడ్‌ను పిలిచి వివరణ అడిగారు. అతడిచ్చిన వివరణతో సంతృప్తి చెందక స్థానిక ఎంఈవో సత్యనారాయణ, సీడీపీఓ సుభద్రతో కలిసి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను హింసించడం మానుకోవాలని ఉపాధ్యాయులకు హితవు చెప్పారు. పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగినప్పుడు 1098 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీ విశ్వరాణి, గ్రామ కార్యదర్శి ఈఎం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు

నలుగురికి గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన బస్సు ముందుభాగం

యద్దపాడు: ముందు వెళ్తున్న లారీని ట్రావెల్ బస్సు ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే...చెన్నై నుంచి విజయవాడకు ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు నెల్లూరు నుంచి రాజమండ్రికి కలప లోడుతో వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొంది. యడ్లపాడు గ్రామంలోని ఎర్రకొండ వద్ద అండర్ పాస్ వంతెన ఎక్కుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం సుమారు 7 గంటల సమయంలో జరిగిన ఊహించని ఈ ఘటనకు బస్సులోని ప్రయాణికులతోపాటు స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రమాదంలో బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసం కాగా డ్రైవర్‌తోపాటు అందులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. అదేసమయంలో హైవేపై ట్రాఫిక్ స్తంభించింది. బస్సులోని ప్రయాణికులందరూ కిందకు దిగి వెనుకగా వస్తున్న పలు బస్సుల్లో ఎక్కి ఘటనా స్థలి నుంచి వెళ్లిపోయారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది గాయాలైన వారికి ప్రాథమిక చికిత్స చేసి చిలకలూరిపేట ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలంలోని వాహనాలను పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్సులో నిండుగా ప్రయాణికులు ఉండటం, ప్రమాదం జరిగిన తీరు, బస్సు ముందుభాగం ధ్వంసమైన విధానం చూసిన వారంతా పెనుప్రమాదం తప్పిందని అంటున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి సురేష్ తెలిపారు.

నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

- జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ
- జిల్లాస్థాయిలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహణ



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో డీవైఈఓ వెంకటేశ్వరరావు, అప్‌కాస్ట్ ప్రతినిధులు

గుంటూరు ఎడ్యుకేషన్: భావి శాస్త్రవేత్తలుగా రాణించాలనే లక్ష్యం కలిగిన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ పేర్కొన్నారు. గురువారం పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌లో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 100 ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికలతో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. డీఈఓ శైలజ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, మేధస్సుకు పదునుపెట్టే వినూత్నమైన ఆలోచనలు చేయాలని సూచించారు. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న గాలి, జల కాలుష్యాలకు పరిష్కారం చూపే విధంగా వినూత్నమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని అన్నారు. 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ''ఆరోగ్యం కోసం అవరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం'' అనేది ప్రధానాంశంగా ఆవిష్కరణలు జరగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థులు న్యాయనిర్ణేతల ఎదుట తాము రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను వివరించారు. ఈసందర్భంగా ఏడు ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వీరే..

ఎస్.యశ్వంత్, జెడ్పీ హైస్కూల్ (నిడమర్రు), కె.ఆర్నవ్, ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ (గుంటూరు), ఎం.శ్రీకాంత్, జెడ్పీ హైస్కూల్ (కంతేరు), ఎ.శ్రీహర్ష, సెయింట్ లారెల్స్ స్కూల్ (గుంటూరు), షేక్ నాగూర్ బీ, జెడ్పీ హైస్కూల్ (ముట్లూరు), స్వర్ణ దీక్ష, జెడ్పీ హైస్కూల్ (యనమదల), నాగ శ్యామల, జెడ్పీ హైస్కూల్ (కొప్పురావూరు) ఉన్నారు. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అప్‌కాస్ట్ సమన్వయకర్త గౌసుల్ మీరా, అకడమిక్ సమన్వయకర్త అప్పారావు, గుంటూరు డీవైఈఓ పి.వెంకటేశ్వరరావు, ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం, డీసీఈబీ కార్యదర్శి లలిత ప్రసాద్, రీసోర్స్ పర్సన్లు డి.శివశంకరరావు, రాజశేఖర్, రాజబాబు, సీతారామయ్య, శాంతి ప్రియ, టి. శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాసరావు, బాబూరావు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు

నరసరావుపేట ఈస్ట్: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు శుక్రవారం మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, సైన్స్ ఆఫీసర్ ఏ.మధుకుమార్ గురువారం తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 120 ప్రాజెక్టులు పోటీకి రానున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది 'ఆరోగ్యం, శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవటం' ప్రధానాంశంగా ప్రాజెక్టులు రూపకల్పన చేయాల్సి ఉంటుందన్నారు. దీనితోపాటు ఉప అంశాలుగా ఆరోగ్యం పోషణ, శ్రేయస్సును పెంపొందించటం, మీ పర్యావరణ వ్యవస్థను తెలుసుకోవాలి, పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక, సాంస్కృతిక పద్ధతులు, పర్యావరణ వ్యవస్థ ఆధారిత జీవన విధానం, ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్కరణలు వంటి ప్రాజెక్టులు రూపొందించవచ్చని వివరించారు.

పారదర్శక జాబితా తయారీలో బీఎల్‌ఓలదే కీలకపాత్ర

గుంటూరు వెస్ట్: ఎన్నికలకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమని, తప్పులు లేకుండా దీనిని రూపొందించడంలో బూత్ లెవల్ ఆఫీసర్ క్షేత్రస్థాయిలో పటిష్టంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన తూర్పు, పశ్చిమ బీఎల్‌ఓల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల పబ్లిష్ అయిన డ్రాఫ్‌రోల్‌పై ప్రజలు, వివిధ వర్గాల నుంచి అందిన అభ్యంతరాలు, ఫిర్యాదులు, నూతన దరఖాస్తులను బీఎల్‌ఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తమ పరిధిలోని ఓటర్ల జాబితాలపై వారు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి బీఎల్‌ఓ తమ పరిధిలోని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించే క్రమంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ఫాలో అవ్వాలన్నారు. జంక్ నంబర్లు (0 డోర్ నంబరు ఉన్నా, అసలు డోర్ నంబరు లేని, ఊరుపేరు డోర్ నంబరు కలిగి) పూర్తి స్థాయిలో సరిచేశామని, స్పష్టమైన రాతపూర్వక నివేదిక ఇవ్వాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించే, అనుమతి లేకుండా సెలవు పెట్టే వారిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన స్పెషల్ క్యాంపునకు హాజరుకాని బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ బీఎల్‌ఓలు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బీఎల్‌ఓలకు సెలవు మంజూరు చేయాల్సి వస్తే వారి స్థానంలో తప్పకుండా నియామకం జరగాలన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ చంద్రశేఖరరావు, అడిషనల్ కమిషనర్ లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 8.6 లక్షలు వసూలు

అద్దంకి రూరల్: ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురి వద్ద నగదు తీసుకుని వారిని మోసగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ఎం వెంకటేశ్వర్లు వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం ఇనుమనమెల్లూరు గ్రామానికి చెందిన మందా నాగరాజు రైల్వేలో లోక్ పైలెట్‌గా పనిచేస్తుంటానని చెప్పాడు. అద్దంకి మండలంలోని బొమ్మనంపాడు గ్రామానికి చెందిన బండారు నాగరాజు మరో ఇద్దరికి రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానాని నమ్మించి వారి నుంచి రూ.8.6 లక్షలు నగదు తీసుకున్నాడు. ఎంత కాలానికి ఉద్యోగాలు ఇప్పించకపోవటంతో మోసపోయానని గమనించిన మందా నాగరాజు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జెడ్పీ హైస్కూల్‌లో అధికారుల విచారణ

చీరాలఅర్బన్: అర్ధాంతరంగా తనను పాఠశాల నుంచి, తన కుమారుడికి టీసీ ఇచ్చిన ఫిర్యాదు విషయమై అధికారులు పాఠశాలలో విచారణ జరిపారు. చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల ఆయాను తొలగించడంతోపాటు ఆమె కుమారుడికి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆమె స్కూల్ ఎదుట నిరసన చేపట్టిన విషయం విదితమే. ఈ వ్యవహారం మీడియాలో రావడంతో నిజనిజాలు తేల్చేందుకు బాపట్ల డీఈవో రామారావు చీరాల డీవైఈవో శ్రీనివాసరావు, బాపట్ల డీవైఈవో వెంకటేశ్వరరావు, చీరాల ఎంఈవో పి.సుబ్రహ్మణ్యంతో త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేశారు. డీఈవో ఆదేశాల మేరకు గురువారం త్రీమెన్ కమిటీ సభ్యులు పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. జరిగిన ఘటనలపై పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో వారు వేర్వేరుగా మాట్లాడారు. అలానే హెచ్ఎం నుంచి వివరాలను నమోదు చేశారు. పాఠశాలలోని రికార్డులు పరిశీలించి తుది నివేదికను డీఈవోకు అందించనున్నారు. నివేదిక ఆధారంగా డీఈవో చర్యలు తీసుకుంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

కుమారుడికి తీవ్ర గాయాలు



మృతిచెందిన నెహేమియా

దాచేపల్లి : బతుకుదెరువు కోసం వాహనంలో వెళుతున్న తండ్రి మృత్యువాత పడగా కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పొందుగల గ్రామ పరిధిలోని రవాణ శాఖ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటనలో బాపట్ల జిల్లా అద్దంకి మండలం గోవాడకి చెందిన తుమ్మలూరి నెహేమియా(57) మృతిచెందగా కుమారుడు తుమ్మలూరి సిసింద్రీ(25) తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఐ సంధ్యారాణి కథనం ప్రకారం వివరాలు ఉన్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో కరివేపాకు అమ్ముకునేందుకు వాహనంలో నెహేమియా, సిసింద్రీ వెళుతున్నారు. వాహనం నెహేమియా నడుపుతున్నాడు. చెక్‌పోస్ట్ సమీపంలో నిలిచిన ఉన్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వాహనం నడుపుతున్న నెహేమియా అక్కడికక్కడే మృతిచెందగా కుమారుడు సిసింద్రీ తీవ్రంగా గాయపడ్డాడు. చెక్‌పోస్ట్ సిబ్బందితోపాటు అక్కడ ఉన్న వాహనాల డ్రైవర్లు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సంధ్యారాణి విచారించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. తీవ్రంగా గాయపడిన సిసింద్రీని కూడా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంధ్యారాణి చెప్పారు.

గుజ్జనగుండ్లలో వ్యక్తి హత్య



ఘటనా స్థలంలో ఆదినారాయణ మృతదేహం

గుంటూరు ఈస్ట్: హత్యకేసులో నిందితుడు హత్యకు గురైన ఘటన గుజ్జనగుండ్లలో కలకలం రేపింది. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుజ్జనగుండ్ల 4వలైనులో నివాసం ఉండే ఎం.ఆదినారాయణ అలియాస్ వాసు (43) భార్యతో విడిపోయి ఒంటరిగా నివశిస్తున్నాడు. మద్యానికి బానిసైన వాసు పలు కేసుల్లో నిందితుడు. ఒక హత్య కేసులో నిందితుడు. ఆదినారాయణ బుధవారం రాత్రి తన ఇంట్లో మిత్రులతో కలిసి మద్యం సేవించాడు. ఉదయం ఒంటినిండా గాయాలతో విగతజీవిగా పడి ఉండటం స్థానికులు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఆదినారాయణ మృతదేహాన్ని పరిశీలించారు. నిందితులు నాపరాయితో ఆదినారాయణపై దాడిచేసి హత్య చేసినట్లు గుర్తించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12న బాస్కెట్‌బాల్ సీనియర్ జట్టు ఎంపిక

గుంటూరు వెస్ట్ (క్రీడలు) ది అమరావతి గుంటూరు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక బీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి సీనియర్ జట్టు ఎంపిక నిర్వహిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని శ్రీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన జట్టును ఈనెల 17 నుంచి 19 వరకు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్ర పోటీలకు పంపిస్తామన్నారు. వివరాలకు 94404 88118 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

పురపరిపాలనా శాఖ - పిడుగురాళ్ళ పురపాలక సంఘం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.95.48లక్షల విలువగల 7 పనులకు టెండరు ఐ.డి.నెంబరు 682724, 682746, 682761, 683000, 683011, 683087, 683287 తేది.10-11-2023 ... మునిసిపల్ జనరల్ ఫండ్స్ పథకము క్రింద టెండరు ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ ... www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది. 16-11-2023
సం/- కమీషనరు, పిడుగురాళ్ళ పురపాలక సంఘం

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED TEACHING STAFF
Wanted experienced teachers with latest Methodology.
English and Social Studies subject to teach up to 9th Class.
Place at Piduguralla.
Qualification PG/Graduate with B.Ed / D.El.Ed
Send your Resume to our Mail
psrinu1966@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
PLOT FOR SALE
■ గుంటూరు బస్టాండ్‌కి 6.8.మీ బుడంపాడు రోడ్ ప్రక్కనే 15 ఎకరాలలో పూర్తి డెవలప్ వెంచర్ నందు 165చ.గ ప్లాట్లు చ.గజం రూ.8500/- మాత్రమే. 8317528192
■ 157 గజముల కమర్షియల్ స్థలము అమ్మకానికి కలదు. హాస్పిటల్స్, ల్యాబ్స్ & గెస్ట్ రూమ్స్‌కు అనుకూలం గుంటూరువారితోట 5వ లైను. 7799998828, 9704269595

SERVICES
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టేక్‌ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్ DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. 9990752820
■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్, సెల్: 8437924006
■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, ల్యాండ్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి వారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. Ph: 9505823875

CHANGE OF NAME
■ I, TALLA LALITHA (Old Name), W/o.TALLA RAMIREDDY, R/o. D.No.: 1-101, Annavarappadu Village and Post, Rompicharla Mandal, Palnadu District-522617, Andhra Pradesh, have changed my name to TALLA LALITHA KUMARI. Here after my name is known as TALLA LALITHA KUMARI.

DOCUMENT MISSING
■ కోడూరి చిన్నగంగిరెడ్డి తండ్రి చిన్న అంకిరెడ్డి, వయస్సు 47సం॥ డోర్‌నెం: 7-344, మర్రిచెట్టు పాలెం(గ్రామం) విప్పర్ల(పోస్ట్), రొంపిచర్ల(మం) పల్నాడు(జిల్లా) వాస్తవ్యులైన నేను మా ఇంటి వద్ద నుండి బ్యాంక్‌పని మీద బైక్‌పై నరసరావుపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో నా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 2847/2018పోయినది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెం సంప్రదించగలరు. ఫోన్ : 9949288098
■ గుంటూరుసిటీ,విద్యానగర్,3/10,ధరణిహోమ్స్ ఫ్లాటు నెం. 208కు కాపురస్తురాలు పాములసుబ్రహ్మణ్యరెడ్డి గారి భార్య పాముల హైమావతి, అను నేను, నా స్త్రీ ధనముతో చిన్నారిగారి శ్రీనివాసరావు గారి వలన లాం గ్రామ డి.నెం. 164కు చ.గ. 484లను క్రయం పొంది, శ్రీ తాడికొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, డ.నెం. 3546/2015 గా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు ది.20-10-2023 వ తేదీన నా ఇంటి వద్ద నుండి అమరావతిరోడ్డులోని ... పార్కు చేసియుండగా సదరు దస్తావేజుపోయినది. దొరికిన వారు అందజేయగలరు.

BUSINESS OFFER
■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact : for more info: 9948212111

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

HOME CARE SERVICES
■ మదర్ థెరిస్సా హోమ్‌కేర్ సర్వీసెస్: శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు, పేషంట్ల సేవకు, వంట, ఇంటిపని, బేబీ కేర్ పురుషులు/స్త్రీల వర్కర్స్ పంపించబడును ✆ 8143863833, 8143873833

WANTED
■ ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను. P/T-10K, F/T-20K. Work from home కూడా కలదు. Qul:Inter-anydegree ✆ 9133208220
■ ప్రముఖ కంపెనీ నందు వర్క్ చేయుటకు యువతులు కావలెను. అర్హత:7th-PG జీతం:15-25వేలు వరకు. వెంటనే జాయినింగ్ ✆ 9581046652, 8341337254
■ గుంటూరు సిటీలో వర్క్‌చేయుటకు లేడీ టెలికాలర్స్, కస్టమర్ కేర్, కంప్యూటర్ వర్క్‌కు 70 కావలెను. నో టార్గెట్స్, జీ: 8-13వేలు P/T, F/T స్పాట్ జాయినింగ్. 7780169456, 9985212954
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926
■ వడ్లమూడి జియో మార్టు నందు అన్ని షిఫ్ట్‌లలో వర్క్ చేయుటకు పిక్కర్స్, పేకర్స్, సూపర్‌వైజర్స్,డెలివరీబాయ్స్,అసోసియేట్స్ కావలెను ✆ 8639978881, 9110343564
■ అన్ని గ్రామాల నుండి ఇంటి వద్దనే ఉంటూ వర్క్ చేసుకొనుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర॥ 8143108727
■ GNTఅరండల్‌పేట 16/3లోని ప్రముఖ సంస్థ నందు డోర్ టుడోర్ మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. జీ:14000+కమీషన్, అ:10th ఆపైన, వ:18-30సం॥ ✆ 7569525896, 7004197266
■ వెంటనే కావలెను. MNC, IT, Ltd కంపెనీల్లో డేటా ఎంట్రీ, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, అకౌంటెంట్స్,ఆఫీస్‌ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్. అర్హత:10th-PG, 7893978580
■ Need Recovery Executives & Lady Tele Caller's Guntur. Local candidates only Freshers only. Salary 9k & 15k, petrol and incentives additional. 8074367613, 6304535031
■ సిరి మహిళా సాధికారిక వెల్ఫేర్ సొసైటీ నందు ప్రోగ్రామ్‌మేనేజర్‌గా వర్క్‌చేయుటకు అభ్యర్థులు కావలెను. Qul:MSW. Resume ను smswsgunturti@gmail.com కు పంపగలరు ✆ 7989927865, 9394726972
■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561
■ గుంటూరుసిటీలోనిప్రముఖ ఇన్సూరెన్స్ కం॥లో మహిళాబ్రాంచ్‌లోవివాహితమహిళలకు జాబ్ అవకాశం. Q:డిగ్రీ, A:30-40Yrs. జీ॥12000+ 7500 P.M. ఇన్సెంటివ్ ✆ 9348366867, 8328247596
■ రామకృష్ణ గ్రూపు. (AP No.1) VJA, HYD, శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. AP & TS అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52828, 6281208656
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9640468899, 9640256899
■ వశిష్ఠ అసోసియేట్ నందు 10th to Inter అభ్యర్థులు స్త్రీ/పు అర్జంటుగా కావలెను. జీతం: 18K + Online are Available ✆ 87901 39024.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపైన G.S.T. 5% అదనం
ఈ ప్యాకేజీలో ప్రకటనలు ఇవ్వదలచినవారు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాలని మా కోరిక. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.